## గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

ముదిగొండ, నవంబర్ 25 : బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ గెలుపు కోసం నాయకులు శనివారం చిరుమర్రి గ్రామంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. సీఎం కేసీఆర్ హామీలు, ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాల్లోని నాయకులు ఇంటింటికి వెళ్లి కమల్‌రాజుకు ఓటు వేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సామినేని నాగేశ్వరరావు, తిరుమలశెట్టి జానయ్య, సామినేని సతీశ్, ఓరుగంటి నాగేశ్వరరావు, దారా రాము, మండెపూడి పద్మారావు, ఇనుకొండ రమేశ్, సుధాకర్, రవి, శేషయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

# తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి

- కారు గుర్తుపై ఓటువేసి గెలిపించండి
- ఇంటింటి ప్రచారంలో కమల్‌రాజు

మధిరరూరల్, నవంబర్ 25: కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు ప్రజలను కోరారు. సిరిపురం గ్రామంలో శనివారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. సిరిపురం గ్రామాభివృద్ధి తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, సంక్షేమ పథకాలు, రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. గ్రామంలో ఎంతో మంది పేదవారికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. మళ్లీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్‌దేనని, చుట్టం చూపుగా వచ్చేవారిని ఓడించాలంటూ కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీనివాసరావు, బొగ్గుల భాస్కర్‌రెడ్డి, చిత్తారు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, కోన నరేందర్‌రెడ్డి, కనకపూడి పెద్దబుచ్చయ్య, కటికల వెంకటసత్యనారాయణరెడ్డి, చావా వేణు, గుర్రాల సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిక :** మహదేవపురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు సమక్షంలో శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రావూరి శ్రీనివాసరావు, చిత్తారు నాగేశ్వరరావు, తులసీరాం, వాసిరెడ్డి నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కోన నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు, పార్టీలో చేరిన వారితో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు, నాయకులు

# కమల్‌రాజు గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం







మధిర : 14, 17వ వార్డుల్లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఎర్రుపాలెం : రేమిడిచర్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

మధిర, నవంబర్25: మధిర పట్టణంలోని 14, 17వ వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి లింగాల కమల్‌రాజు గెలుపు కోరుతూ శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈవీఎంలను, ఓటర్లకు చూపుతూ ఓటు వేసే విధానాన్ని అవగాహన కల్పించారు. ఈవీఎంలో బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు కారు గుర్తుకు ఓటువేయాలని కోరారు. కార్యక్రమంలో కపిలవాయి జగన్మోహన్‌రావు, ఆవుల రామకృష్ణ, కాజా చక్రధర్‌రావు, ఆర్టీసీ కృష్ణమూర్తి, కొత్తమాసు వెంకటేశ్వరరావు, కొత్తపల్లి నరసింహారావు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రుపాలెం, నవంబర్ 25: బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు విజయాన్ని కాంక్షిస్తూ రేమిడిచర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, జడ్పీటీసీ శీలం కవిత, మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొండేపాటి సాంబశివరావు, పురుషోత్తంరాజు, దుద్దుకూరు లింగయ్య, పోతుమర్తి భద్రయ్య, వరప్రసాద్, వెంకటేశ్వరరావు, మెండెం వెంకయ్య, ఆశీర్వాదం, స్టాలిన్, కలపాల ప్రవీణ్, కృష్ణ,ఏసు, సురేశ్, కొండేపాటి భుజంగరావు, భాస్కర్‌రావు కార్యకర్తలు పాల్గొన్నారు.




ఎర్రుపాలెం : చొప్పకట్లపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న అభ్యుదయ్

### చొప్పకట్లపాలెంలో లింగాల అభ్యుదయ్ పల్లెనిద్ర

ఎర్రుపాలెం, నవంబర్25: చొప్పకట్లపాలెం గ్రామంలో లింగాల కమల్‌రాజు తనయుడు అభ్యుదయ్ శుక్రవారం రాత్రి పల్లెనిద్ర చేశారు. శనివారం ఉదయం 6 గంటల నుంచే గ్రామంలో తిరుగుతూ గ్రామస్తుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నాన్నకు అవకాశం ఇవ్వాలని, కారు గుర్తుపై ఓటు వేసి కమల్‌రాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఓటు ప్రజాస్వామ్యానికి పునాది లాంటిది

కారేపల్లి,నవంబర్ 25 : ఓటు అనేది ప్రజాస్వామ్యానికి పునాది లాంటిదని అర్హత కల్గిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అన్నారు. కళాశాల ప్రాంగణంలో శనివారం ఓటుహక్కుపై విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ ప్రలోభాలకు గురి కాకుండా నీతి, నిజాయితీగా సుపరిపాలన అందించే నాయకత్వానికి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు జయప్రకాశ్, మల్లిక, దుర్గాప్రసాద్, వనిత, రమ, లక్ష్మీనారాయణ, యాకయ్య, రాంబాబు, ఖాసిం, బాబూరావు, కవిత, కృష్ణవేణి, పాషా, సుధీర్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ సింహాచలం

## ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

కారేపల్లి, నవంబర్ 25 : మండల పరిధిలోని రొట్టమాకురేవు గ్రామంలో శనివారం బీక్యాతండా పల్లెదవాఖాన ఆద్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. వైద్యాధికారి హిమబిందు గ్రామస్తులకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేసి ఆమె మాట్లాడుతూ వీధులను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వ్యాప్తి చెందవని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించి అనారోగ్యాల పాలు కాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరుపుకోవాలన్నారు. బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులు వారానికొకసారి పరీక్షలు చేయించుకొని క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి